

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## దశాబ్ది ప్రగతి సభను జయప్రదం చేయండి

యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 30 : గోదావరిఖని పట్టణంలో నేటి బీఆర్ఎస్ దశాబ్ది ప్రగతి సభను జయపద్రం చేయాలని కాలనీ బీఆర్ఎస్ ఇన్‌చార్జి గుంపుల ఓదెలు యాదవ్ పారిశ్రామిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణాధ్యక్షుడు మేడి సదయ్య, మహిళా అధ్యక్షురాలు విజయచంద్రశేఖర్‌తో కలిసి ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు గోదావరిఖనిలోని జవహర్‌లాల్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ దశాబ్ది ప్రగతి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎరవెల్లి గోపాల్ రావు, గూడెల్లి రాంచందర్, దాసరి బాలరాజు, పులి రాకేశ్, కుమార్‌నాయక్, కొత్వాల రాజయ్య, రమేశ్, కుమార్‌యాదవ్, ఓదెలు, గొడిసెల రవి, మారెల్లి మధూకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు వేలాదిగా తరలిరావాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, సెప్టెంబర్ 30 : జేఎల్ఎన్ స్టేడియంలో ఆదివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన రామగుండం దశాబ్ది ప్రగతి సభకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి పిలుపునిచ్చారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సభకు ప్రజలు తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు పిల్లి రమేశ్, చల్ల రవీందర్, దాసరి శ్రీనివాస్, జడ్సన్ రాజు, అక్షర మల్లేశ్, హమీద్, ఈదునూరి శ్రీకాంత్, కిరణ్, చంద్రయ్య, శ్రావణ్, కుమార్, భాను ప్రసాద్, సాగర్, మహేందర్ ఉన్నారు.



## మంత్రి సభకు కదిలిరండి

ఐతరాజ్‌పల్లిలో సమావేశమైన నాయకులు

సుల్తానాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : పెద్దపల్లికి ఆదివారం నిర్వహించే మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు, మండలం నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండలంలోని ఐతరాజ్‌పల్లి, దుబ్బపల్లి, భూపతిపూర్, కాట్నపల్లి, నారాయణరావుపల్లిల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు పర్యటించారు. పెద్దపల్లిలో సభకు ప్రజలు తరలిరావాలని వారు కోరారు. ఇక్కడ మండలాధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌రావు, మండల కన్వీనర్ భూమేశ్‌కుమార్, సర్పంచులు దేవమ్మవెంకన్న, శ్రావణ్‌కుమార్, మోహన్‌రెడ్డి, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు చంద్రమౌళి, నాయకులు పాల రామారావు, మధుసూదన్‌రెడ్డి, అంజయ్య, లంకదాసరి రవీందర్, బీఆర్ఎస్, ఆర్‌బీఎస్ గ్రామాధ్యక్షులు ఉన్నారు.

## ఇంటికిద్దరు రావాలి

- బొట్టు పెట్టి సభకు పిలిచిన కార్పొరేటర్ లత

కోల్‌సిటీ, సెప్టెంబర్ 30 : మంత్రి కేటీఆర్ సభకు ఇంటికో ఇద్దరు రావాలని రామగుండం 13 డివిజన్ కార్పొరేటర్ రాకం లత దామోదర్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆదివారం గోదావరిఖని సింగరేణి స్టేడియంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్నారని శనివారం ఆ డివిజన్ పరిధి విఠల్ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి సభకు తప్పకుండా రావాలని కోరారు. ప్రతి ఒక్కరూ కృతజ్ఞతగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు రాకం దామోదర్, నాయకులు పాల్గొన్నారు.

## సభా ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

కోల్‌సిటీ, సెప్టెంబర్ 30 : మంత్రి కేటీఆర్ సభా ఏర్పాట్లను శనివారం సాయంత్రం స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థకు టీయూఎఫ్ఐడీసీ ద్వారా మంజూరైన రూ.100 కోట్ల పనులకు సంబంధించి గోదావరిఖని జవహర్ నగర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం శిలాఫలకం ఆవిష్కరించేందుకు విచ్చేస్తున్నారు. మంత్రి సభ ప్రాంగణంతోపాటు, ప్రజలు కూర్చునే, వీఐపీ గ్యాలరీలను పరిశీలించారు. అలాగే స్టేడియానికి వచ్చే ప్రజలు, వీఐపీల వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట నగర పాలక మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ నాగేశ్వర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# మంత్రి ఈశ్వర్ సుడిగాలి పర్యటన

- 8 గ్రామాల్లో పర్యటించి, రూ.2.20 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- మంత్రి ఈశ్వర్ సమక్షంలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు
- అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి ఈశ్వర్‌కు మద్దతు ఇస్తామని నర్సింగాపూర్ పద్మశాలీ కులస్తుల ప్రతిన
- కొత్తపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర



ధర్మారం : కొత్తపల్లి గ్రామంలో మంత్రి ఈశ్వర్‌కు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ధర్మారం, సెప్టెంబర్ 30: రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ శాఖ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం ధర్మారం మండలంలోని నర్సింగాపూర్, పత్తిపాక, మల్లాపూర్, బంజేరుపల్లి, ధర్మారం, కొత్తపల్లి, నంది మేడారం , గోపాలరావుపేట గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రూ.2.20 కోట్ల నిధులతో చేపట్టిన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నర్సింగాపూర్‌లో కుమ్మరి సంఘం భవనాన్ని ప్రారంభించారు. పద్మశాలీ కులస్తులు సంఘం అధ్యక్షుడు గుండేటి సత్తయ్య ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈశ్వర్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేసి ప్రతినబూనారు. అనంతరం పత్తిపాకలో పర్యటించిన మంత్రి ఈశ్వర్ రజక, పద్మశాలీ సంఘ భవనాలను ప్రారంభించి, తర్వాత మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం సింగిల్ విండో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మల్లాపూర్‌లో సింగిల్ విండో గోదాంను ప్రారంభించారు. బంజేరుపల్లిలో జీపీ భవనం, కల్వర్టును ప్రారంభించారు. అనంతరం ధర్మారంలో పర్యటించిన మంత్రి ఈశ్వర్ గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్‌లో సాయి మణికంఠ మోడ్రన్ పాఠశాల ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ ద్వారా హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిని పాఠశాల కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్, ఎండీ జైన రమాదేవి సన్మానించారు. అనంతరం స్వర్ణకార, గౌడ, వడ్డెర కమ్యూనిటీ భవనాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం రాత్రి కొత్తపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పర్యటించగా సర్పంచ్ కోమటిరెడ్డి లలిత, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు, మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్లను, నాయకంపోడు సామాజిక భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నంది మేడారంలో పర్యటించి ఎస్సీ మాల ఫంక్షన్ హాలు, నంది వాడలో ఎస్సీ మాల కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గోపాల్‌రావుపేటకు చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్శనాల శంకరయ్య, ధనకంటి శేఖరయ్యతోపాటు పలువురు మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ జితేందర్ రావు, ప్యాక్స్‌చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి, జడ్పీ, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, ఎండీ రఫీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, ఏఎంసీ, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

### పింఛన్ ఇప్పించండి సారూ!

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన 18 ఏళ్ల మరుగుజ్జు యువతి తనకు పింఛన్ ఇప్పించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆ గ్రామ పర్యటనకు వెళ్లిన మంత్రి ఈశ్వర్‌ను తండ్రి భూమయ్యతో మరుగుజ్జు యువతి స్రవంతి కలిశారు. తన ఆరోగ్య పరిస్థితిని మంత్రికి వివరించారు. స్రవంతి కష్టాన్ని విన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించారు. వెంటనే సంబంధిత శాఖాధికారులతో ఫోన్‌లో సంప్రదించారు. స్రవంతికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించడంతోపాటు. మెరుగైన వైద్య చికిత్స చేయిస్తామని మంత్రి ఆమెకు భరోసా కల్పించారు.

### అదనపు నిధులు మంజూరు

ధర్మారం మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం భవవానికి అదనపు నిధుల మంజూరు ప్రొసీడింగ్‌ను శనివారం సంఘ నాయకులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు. ఇప్పటికే రూ.10 లక్షల నిధులను మంజూరు చేయించిన మంత్రి ఈశ్వర్ మిగులు పనులకు రూ.5 లక్షల ప్రొసీడింగ్ ప్రతిని వారికి అందజేశారు. ఇక్కడ సంఘం మండల కన్వీనర్ కూరపాటి శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ కామిని శ్రీనివాస్, సామల రాజయ్య, గుర్రం రాజేశం, విట్ట రవి, గుడిమల్ల సురేశ్, దూడం సతీశ్, దేవసాని సత్యనారాయణలున్నారు.



జూలపల్లి : అబ్బాపూర్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

### బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు

ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలకు స్పెషల్ డెవెలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) ద్వారా నిధులు మంజూరైనట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం విలేకరులకు వెల్లడించారు. పైడి చింతలపల్లి నుండి చింతల పల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 20 లక్షలు,కొత్తూరు నుంచి ఖిలావనపర్తి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1కోటి 60 లక్షల నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ అయినట్లు మంత్రి వెల్లడించారు.

### తొమ్మిదేండ్లలో ఊహించని అభివృద్ధి

జూలపల్లి, సెప్టెంబర్ 30 : తొమ్మిదేండ్ల పాలనలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని, మూడోసారి ప్రజలు ఆదరిస్తే తెలంగాణ స్వర్ణయుగంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. అబ్బాపూర్‌లో శనివారం పెద్దమ్మతల్లి ఆలయం చౌరస్తా నుంచి పోశమ్మ గుట్టల్లోని సమ్మక్క జాతర ప్రాంగణం దాకా తారురోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం రోడ్డు పనులకు రూ.కోటి సీఆర్ఆర్ నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సాధించుకున్న తర్వాత గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీలు కూసుకుంట్ల రమాదేవి, ముత్యాల కరుణశ్రీ, ధర్మారం ఏఎంసీ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, సర్పంచులు ఈర్ల మల్లేశం, మేచినేని సంతోశ్‌రావు, ఎంపీటీసీలు దండె వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, ఉప సర్పంచ్ రాజవ్వ, డీఈ శంకరయ్య, ఏఈ సుమలత, నాయకులు పసునూటి శ్రీనివాస్, జంగం సతీశ్, కచ్చు బీరయ్య, గాండ్ల చంద్రయ్య, గన్ను నర్సింహారెడ్డి, గన్ను లక్ష్మారెడ్డి, గాండ్ల రాజు, జంగం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి



పెద్దపల్లి: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, సెప్టెంబర్30: పెద్దపల్లి పట్టణంలో బ్యూటిఫికేషన్, పలు అభివృద్ధి పనులను పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ వాసులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి కోరారు. శనివారం పాత మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 30 అంశాలను కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ సభ్యులు 28 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. మిగితా రెండు అంశాలకు పలువురు సభ్యులు అభ్యంతరం తెలుపగా మెజార్టీ కౌన్సిల్ సభ్యుల ద్వారా ఆ రెండు అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వెన్నంటి ఉండి దిశా నిర్దేశం చేస్తూ పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే శ్రీ దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, వైస్ చైర్‌పర్సన్ నజ్మీన్ సుల్తానా మొబిన్, మేనేజర్ శివప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.